# తిరుగు ప్రయాణంలో అవస్థలు

## బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూపులు

**టి మీడియా, జనవరి 31, మేడారం :**



సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్నారని ఆందోళన చెందుతున్నారు. దర్శనం సాఫీగా జరిగినా, తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని భక్తులు వాపోతున్నారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో మేడారం నుంచి వెళ్లే బస్సులను మేడారం-నార్లాపూర్-పస్రా మీదుగా దారి మళ్లిస్తున్నారు.

**నానా అవస్థలు పడ్డ మహిళలు, వృద్ధులు**

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతరకు వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో ఇక్కట్లను ఎదుర్కొన్నారు. తాడ్వాయి మండల కేంద్రం నుంచి గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామానికి 15 కి.మీ మేర బస్సుల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్?లో రాత్రి నుంచి సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. రాత్రి నుంచి ఉదయం వరకు బస్సులు రాకపోవడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు నానా అవస్థలు పడ్డామని వాపోయారు. చలికి వణుకుతూ నిద్రించాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు. 5 లక్షలకు పైగా భక్తులు మేడారం ఆర్టీసీ బస్టాండ్?లో మంచినీళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డామన్నారు.

**బస్సులపై దాడికి దిగిన భక్తులు**

మేడారం తిరుగు ప్రయాణంలో సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం బస్టాండ్?లో బస్సులపై దాడి చేశారు. మేడారం నుంచి తాడ్వాయి వరకు గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్? జామ్? నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మేడారం నుంచి వెళ్లే బస్సులను దారి మళ్లించారు. మేడారం- నార్లాపూర్-పస్రా మీదుగా వాహనాలను మళ్లించారు. మేడారం బస్టాండ్?లో బస్సుల కోసం భక్తులు ఎదురుచూస్తున్నారు.

**వెళ్తున్న వారికీ తప్పని ట్రాఫిక్ చిక్కులు :**

మేడారం మహా జాతరకు వెళ్తున్న భక్తులకూ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. సమ్మక్క-సారలమ్మ గద్దెలకు చేరడంతో భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు భారీ ఎత్తున తరలివస్తున్నారు. పోలీసులు వన్?వే రూట్ ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీసీ బస్సులు వెళ్లే తాడ్వాయి, మేడారం మార్గంలో రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడి గంటల తరబడి కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

**తుది దశకు జాతర**

సమ్మక్క సారలమ్మ జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఇవాళ తల్లుల వనప్రవేశంతో వన జాతర ముగియనుంది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహిస్తారు. సమ్మక్క తల్లిని చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లి ఆలయానికి, పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లకు, గోవిందరాజులను ఏటూరినాగారం మండలం కొండాయ్ గ్రామానికి పూజారులు ఊరేగింపుగా తీసుకువెళ్తారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె, పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు.

## లింగంబంజర శివాలయ భూముల సర్వే

### దేవాదాయ భూముల పరిరక్షణ మనందరి బాధ్యత

**ఈవో వేణుగోపాలాచార్యులు**

**టీ మీడియా,జనవరి31,సింగరేణి(కారేపల్లి):**



లింగంబంజరలోని పురాతన శివాలయ భూముల సర్వేను దేవదాయశాఖ శనివారం చేపట్టింది. ఈవో కొండకింది వేణుగోపాల చార్యులు ఆధ్వర్యంలో వందేళ్ల చరిత్ర ఉన్న పురాతన శివాలయం (శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం) కు చెందిన సర్వే నెంబర్ 362 లో 3.08 ఎకరాల భూమి హద్దులు నిర్ణయించేందుకు గ్రామస్తుల సమక్షంలో అధికారులు సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ పాత పహాణి ప్రకారం సర్వే నెం. 362 సర్వే లో మొత్తంగా 11.33 ఎకరాలు విస్తీర్ణం ఉందని దానిలో3.08 ఎకరాలు దేవాలయం కు సంబంధించినదన్నారు. ప్రస్తుతం ఆ భూమి అక్రమణలకు గురై కేవలం దేవాలయం, దేవాలయ ప్రాంగణం 10 గుంటలు మాత్రమే కనిపిస్తుందన్నారు. మిగతా దేవదాయ భూమిని సర్వే ద్వారా గుర్తించి హద్దులు నిర్ణయిస్తామని, దీనికి గ్రామస్తులు హద్దుల్లో ఉన్న రైతుల సహకరించాలని కోరారు. సర్వేకు సంబంధించి 362 సర్వే నెంబర్లో ఉన్న 11.33 ఎకరాలకు సంబంధించిన రైతులందరికీ సర్వే నిమిత్తం నోటీసులు ఇచ్చి అందరి సమక్షంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా సర్వే అధికారుల తో హద్దులు పెట్టటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కిరణ్ కుమార్, జీపీవో రాందాస్, గ్రామ పెద్దలు పొదిలి గిరి, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పురం అంజయ్య, రేళ్ళ సత్యనారాయణ, సూరపురెడ్డి ఇంద్రారెడ్డి, పురం గోవర్ధన్, బడుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు, మల్లికార్జునరావు, పురం శంకర్, బొమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దేవత మూర్తులకు పాచి బండ్ల ఊరేగింపు

**టీ మీడియా, జనవరి 31, టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వెలుపుగొండ గ్రామంలోని కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి శ్రీ తుంబురేశ్వర స్వామి ఉ త్సవాలలో భాగంగా రెండవ రోజు బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది శ్రీ తుంబురేశ్వర దేవాలయము కాకతీయ కాలం నుంచే నిర్మితమైందని ఇచ్చట గల శీలా శాసనాలు తెలుపడం జరుగుతుంది దేవస్థానము సంస్కృతిని కనివిందు చేసినట్టుగా చుట్టూ శిల్ప స్తంభాలు మరోవైపు లక్ష్మి మరోవైపు మహంకాళి సరస్వతి దేవి స్త్రీ మూర్తులు అద్దం చూస్తున్నట్లు అలంకరించినట్లు మరోవైపు స్త్రీ పిల్లలకు పాలిస్తున్న తల్లి విగ్రహాల భక్తులను ఆకట్టుకున్నాయి 31వ తేదీన శనివారం మాగసుద్ధ ద్వాదశి రోజున ఉదయం శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి రంగంపేట్ మహారాజ్ ఆలయ ప్రాంగనికి వచ్చి దేవత మూర్తులకు రుద్రాభిషేకం వృహ వచనము కలశ స్థాపన ఉత్సవము చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుడి దాసు, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్, గ్రామ పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు గ్రామ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యువజన సంఘాల నాయకులు యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఉచిత (పెళ్లి పందిరి) రిజిస్ట్రేషన్

టి మీడియా పెళ్లి పందిరి ఆధ్వర్యం లో..అఖిల భారత బ్రహ్మణ సర్వీస్ నెట్వర్క్ హెల్ప్ లైన్ సౌజన్యం తో...బ్రాహ్మణ వధువు /వరులు ఉచిత రిజిస్ట్రేషన్, ప్రతీ రిజిస్ట్రేషన్ కు సరిపడ 5 గురి వివరాలు ఉచితంగ పంప బడును.

**అవకాశం :**
**25-1-2026 నుండి 24-2-2026 వరకు మాత్రమే.**

**వివరాలు పంపాల్సిన వాట్సప్: 382990365, 8500459365**

**నోట్:**
**అన్నిశాఖలు,ప్రాంతాలు/విదేశీ/స్వదేశీ/మొదటి/ధ్వితీయ వివాహలు/ ఉద్యోగులు /వ్యాపారు లు వివరాలు అందుబాటు లో ఉన్నాయి.**

**ఎటువంటి కాల్స్ అవకాశం లేదు.**


## స్పోర్ట్స్ మీట్ తో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం

- మాజీ ఎమ్మెల్సీ బాలసాని , డాక్టర్ కంభంపాటి

**టి మీడియా, జనవరి 31, ఖమ్మం:**



స్పోర్ట్స్ మీట్ లతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,మాజీ ఐయంఎ ప్రెసిడెంట్ ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు తెలియజేశారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంచుతున్నాయి అన్నారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో మరింత చురుకుదనం , ఏకాగ్రత, పోటీ తత్వం , క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను క్రీడలతో పాటు అన్ని రంగాలలో నిత్యం ప్రోత్సహించి ఉన్నత స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు అన్ని రకాల క్రీడా పోటీలలో తమ సత్తా చాటి రాణించారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు పాఠశాలలో సీనియర్ విద్యార్థులకు కబడ్డీ, కో కో, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా జరిగాయి. సభానంతరం 22 రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్స్ నెలకు రూ.1,500 కోట్లకు పెంచాలి

- టీజీవో సెంట్రల్ కమిటీ డిమాండ్

**టి మీడియా, జనవరి 31, ములుగు :**




ఉద్యోగులకు పెండింగ్ బిల్స్‌ను నెలకు రూ.700 కోట్ల నుంచి రూ.1,500 కోట్లకు పెంచాలని శనివారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు) మాట్లాడారు.పెన్షనర్ల బకాయిలూ ఏకమొత్తంగా ఒకేసారి చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీపీ రిపోర్టును వెంటనే తెప్పించుకుని ఉద్యోగులకు 42 శాతం ఫిట్మెంట్‌ను ఇచ్చి తెలంగాణ రెండవ పీఆర్సీని అమలు చేయాలని కోరుతూ సమావేశంలో తీర్మానించామని వివరించారు.ప్రభుత్వం ప్రకటించిన మేరకు ప్రభుత్వం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం విధి, విధానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరన చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.ఉపేందర్ రెడ్డి, కోశాధికారి సహదేవ్, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన సర్పంచ్

**టీ మీడియా, జనవరి 31, తిరుమలాయపాలెం :**



మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బట్టి కందగిరి దశ దిన కర్మ లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన సుబ్లేడ్ గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి, ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్,వర్డ్ మెంబర్ గంధసిరి శ్రీనివాస్, గడ్డం కరుణాకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ గంధసిరి వీరన్న,గంధసిరి వెంకన్న,తోట వీరన్న,భూక్యా వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ

**టీ మీడియా ,జనవరి 31 ,పెబ్బేరు:**



పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రజా బాట కార్యక్రమం లో భాగంగా వనపర్తి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సమస్యలను స్వయంగా పరిశీలించారని గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని రోజుల నుండి విద్యుత్ సమస్యలు నెలకొందని వీధిలైట్లు ట్రాన్స్ ఫార్మర్ల యొక్క అస్తవ్యస్తంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాల వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ప్రదీప్ ఎస్ ఈ తిరుపతయ్య డిఈ ఎ శ్రీనివాస్ ఎ డి ఈ శివ శంకర్ రెడ్డి ఎ ఈ కిరణ్ కుమార్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ వాల్యానాయక్ లైన్ మెన్ లు రామ్ చందర్ పరుశురాశీ శివశంకర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై పెట్రోల్ పోసి తగలబెట్టిన మరో మహిళ

- వివాహేతర సంబంధానికి అడ్డుని

**టి మీడియా, జనవరి 31, నాంపల్లి :**




ఓ మహిళను మరో మహిళను దారుణంగా హతమార్చింది.. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నారని తల్లీబిడ్డలపై పెట్రోల్? పోసి నిప్పంటించింది. మంటలంటుకొని శరీరం కాలిపోయి ఆ మహిళ అక్కడికక్కడే కుప్పకూలింది. బాధతో విలవిలాడుతూ చివరికి ప్రాణాలు విడిచింది. ఆమె చంటిబిడ్డకు తీవ్ర గాయాలయ్యాయి. సంచలనం రేపుతున్న ఈ ఘటన నల్లగొండ జిల్లా కేతపల్లిలో జరిగింది. వివరాల్లోకివెళితే.. ఈ ఘటన నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కేతపల్లిలో శనివారంచోటు చేసుకుంది. కేతపల్లికి చెందిన నగేష్?, మమతలు భార్యాభర్తలు. నగేష్? తో వివాహేతర సంబంధం సాగిస్తున్నట్లు చెప్పబడుతున్న మహిళ..నగేష్? భార్య, అతని ఆరునెలల కుమారుడిపై పెట్రోల్? పోసి నిప్పంటించింది. దీంతో మమత అక్కడికక్కడే మృతిచెందగా.. చిన్నారి తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.గత కొంతకాలంగా నగేష్? తో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు చెప్పబడుతున్న మహిళ.. మమత ఇంటికి వచ్చి చంటిబిడ్డతో ఉన్న ఆమెపై దాడికి పాల్పడింది. తన వెంట తెచ్చుకున్న పెట్రోల్? తల్లీబిడ్డలపై పోసి నిప్పంటింది. మమత అరుపులు విన్న గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని మంటలార్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే మంటల్లో శరీరం కాలిపోవడంతో మమత అక్కడికక్కడే కుప్పకూలింది. విషయం తెలుసుకున్న పోలీసులు కేతపల్లికి వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.






## ఐదు సెల్ఫోన్ల రికవరీ

**టీ మీడియా,జనవరి31, ముదిగొండ:** వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి శనివారం బాధితులకు అందజేశారు. సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్సై కృష్ణప్రసాద్ సిబ్బందితో కలిసి CEIR పోర్టల్ ద్వారా రూ.90 వేల విలువైన ఐదు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో బాధితులకు వాటిని అప్పగించారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

## కష్ట పడితే దేనినైనా సాధించవచ్చు

- ఆర్జేసి చైర్మన్ గుండాల కృష్ణ

**టి మీడియా, జనవరి 31, ఖమ్మం :**




జీవితంలో విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం కష్టపడితే దేనినైనా సాధించవచ్చు అని ఆర్జేసి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు.స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలోని ఆర్జేసి జూనియర్ కళాశాల వీడ్కోలు డే కార్యక్రమం విద్యార్థుల ఆట,పాట లతో వారి కేరింతల నడుమ వేడుకగా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన డ్యాన్సులతో పాటు సోలో,బ్రేక్,క్లాసికల్ డ్యాన్సులు చూపరులను ఆకట్టుకున్నాయి. తొలుత ఈ కార్యక్రమానికి అతిధి గా హాజరైన కృష్ణ కళాశాల అధ్యాపకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆర్జేసి జూనియర్ కళాశాల తన ప్రస్థానంలో అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశాల కు చెందిన అనేక మంది విద్యార్థులు సైంటిస్టు, విద్యా, కళా,క్రీడా,వ్యాపార,రాజకీయ,ప్రభుత్వ ఉద్యోగ రంగాలలో స్థిర పడి ఉన్నారని తెలిపారు.దీనితో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఆర్జేసిదేనన్నారు. డిగ్రీ స్థాయి లో బహుళ జాతి కంపెనీల్లో ప్లేస్మెంట్ లు సాధించిన ఘనత కూడా తమ కళాశాలకే దక్కుతుందన్నారు.ఇప్పటి వరకు కళాశాల విద్యార్థులు సాగించిన విజయ పరంపరను ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా కొనసాగించాలని సూచించారు.దీనికి విద్యార్థులు నిరంతరం కళాశాలకు హాజరవుతూ ఉపాద్యాయులు చెప్పినదాన్ని అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం కష్టపడితే సాధించ వచ్చన్నారు. అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో,పరీక్షలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు,తెలుగు అధ్యాపకులు నరేష్ ఆధ్వర్యం లో తెలుగులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.చివరగా కార్యక్రమానికి అతిధి గా విచ్చేసిన కృష్ణను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ.టి.కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్,ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జి టి.ఉపేందర్ ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య లతో పాటు పలువురు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా వెండి పట్టివేత

**టి మీడియా, జనవరి 31, రాజన్న సిరిసిల్ల :**



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలీసులు స్పీడ్ పెంచారు. ఎన్నికలు ఉన్న ప్రాంతాల్లో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి సోదాలు నిర్వహిస్తున్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల తనిఖీల్లో భారీగా వెండి పట్టుబడింది. వెండి ధరలు విపరీతంగా పెరిగిన క్రమంలో ఇంత మొత్తంలో వెండి తరలిస్తుంటంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని కనుగొనండిక్రీడా వస్తువులు ఆన్‌లైన్ స్టోర్ప్రభుత్వ ఉద్యోగ పరీక్ష కోచింగ్రైలు టికెట్లు ఆన్‌లైన్ బుకింగ్సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని రగుడు చెక్ పోస్ట్ వద్ద రెండున్నర కిలోల వెండి పట్టుకున్నారు పోలీసులు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన అధికారులు.. వాహన తనిఖీలలో భాగంగా కారులో తరలిస్తున్న వెండిని గుర్తించారుఎస్ ఎస్ టి అధికారులు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి కి చెందిన తోగిటి సత్యనారాయణ అనే వ్యక్తి వెండిన తరలిస్తూ పట్టబడ్డాడు. వెండిని స్వాధీనం చేసుకున్న ఎస్ ఎస్ టి అధికారులు.. పోలీసులకు అప్పగించారు.



## రాష్ట్రంలో ఆరాచక పాలక సాగిస్తున్న కాంగ్రెస్

### ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి - ఎమ్మెల్సీ తాతా మధు

**టీ మీడియా,జనవరి31,సింగరేణి(కారేపల్లి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కి ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ ఆరాచక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి తాత మధు ఆరోపించారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయని రేవంత్‌రెడ్డి ప్రజల ను తప్పుదారి పట్టించటానికి ఫోన్ టాపింక్ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై కక్షకట్టి వేధింపులకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో రైతులకు సక్రంగా యూరియా అందించలేని చాతగాని ప్రభుత్వముందన్నారు. రైతులకు రైతుభరోసా ఇవ్వక, రుణమాఫీ చేయక, ఖరీఫ్ బోనస్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు.రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోయి, రక్షస రాజ్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక చర్యలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల,నియోజకవర్గ, జిల్లా,పట్టణ కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు, మోటార్ బైక్ ర్యాలీలు, దిష్టిబొమ్మల దహనం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలనుకోరారు. ఈ సమావేశంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల వెంకటప్పారావు, నాయకులు సిద్ధంశెట్టి నాగయ్య, షేక్ ఖాజావలి, షేక్ పాషా, షేక్ సైజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థిని నామినేషన్..

- బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి పవిత్ర

**టి మీడియా, జనవరి 31, పెబ్బేరు :**



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో మరో వైద్య విద్యార్థిని ప్రజాసేవకు ముందుకొచ్చారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏటిగడ్డ శాఖాపురం సర్పంచ్ స్థానానికి నిఖిత అనే ఎంబీబీఎస్ విద్యార్థిని పోటీ చేసి గెలుపొందిన విషయం తెలిసిందే. అదే బాటలో ఇప్పుడు పురపాలిక ఎన్నికల్లో మరో వైద్య విద్యార్థిని రంగంలోకి దిగారు. పెబ్బేరు మున్సిపాలిటీలో కౌన్సిలర్ పదవికి పవిత్ర అనే వైద్య విద్యార్థిని శుక్రవారం నామినేషన్ వేశారు.ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయిన 4వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరఫున నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆమె వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్నది. రాజకీయాలపై ఉన్న ఆసక్తి మేరకు నామినేషన్ వేసినట్టు ఆమె చెప్పారు. తనపై, తన తండ్రి మహేశ్‌పై ఉన్న నమ్మకంతో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పార్టీ టికెట్ ఖరారు చేసి ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అణుశక్తి కమిషన్ చైర్మన్‌కి వినతి పత్రం

- సమర్పించిన సర్పంచ్ సదర్ లాల్
- పన్ను బకాయిలు చెల్లించే లా ఆదేశించమని వినతి

**టీ మీడియా, జనవరి31,అశ్వాపురం:**



అశ్వాపురం మండలం హెవీ వాటర్ ప్లాంట్ కర్మాగారం లో ఆక్సిజన్ 18 రెండవ ప్లాంట్ శంకుస్థాపన సందర్భంగా భారత అను శక్తి కమిషన్ చైర్మన్ అజిత్ కుమార్ మహంతి తో పాటు హెవీ వాటర్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జి సత్య కుమార్ లను గౌతమీ నగర్ అతిథి గృహంలో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్. ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు అశ్వాపురం గ్రామపంచాయతీకి గత ఐదు సంవత్సరములుగా గౌతమీ నగర్ కాలనీ నివాసగృహాల ఇంటి పన్నులు చెల్లించటం లేదు కనుక ఇక్కడ ఉన్నా యాజమాన్యానికి బకాయిలు చెల్లించమని ఆజ్ఞాపించగలరని వినతి పత్రాన్ని అందజేశారు.

## బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

- పూజారి అరెస్ట్



**టి మీడియా, జనవరి 31, సంగారెడ్డి :** ఆయన ఒక పూజారి. నిత్యం భగవంతుడిని ఆరాధించే వ్యక్తి. మంచినే పాటిస్తూ చెడును త్యజించాల్సిన వ్యక్తి. మంచిచెడుల వ్యత్యాసాలను నలుగురికి వివరించి చెప్పాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి. ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కలు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు. వాటి విలువ సుమారుగా రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.

